

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు





**Voice of the leader**

స్థానిక సంస్థల్లో బీసీలకు 34శాతం రిజర్వేషన్లు 26యేళ్ల పాటు అమల్లో ఉన్నాయంటే దానికి కారణం టీడీపీయే. నాడు బిసి సబ్‌ప్లాన్ తెచ్చింది మేమే.



వాతావరణం

30° ~24°-32° గాలిలో తేమ 86%

పొడిగానే ఉంటుంది

బుధ 32° గురు 31° శుక్ర 32°

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH




# బోగస్ ఓటర్లు

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో అక్రమాలు

"శాసనమండలి ఉపాధ్యాయ, పట్టభద్ర నియోజకవర్గ ఎన్నికల కోసం వైసీపీ అడ్డదారులు తొక్కుతోంది. నిస్సిగ్గుగా దొంగ ఓట్లకు తెరతీసింది. వలంటీర్ల జోక్యం యథేచ్ఛగా కొనసాగుతోంది.

రాజ్యాంగ వ్యవస్థలను అపహాస్యం చేయటం వైసీపీ ప్రభుత్వానికి అలవాటుగా మారింది. ఎన్నికలలో గెలుపొందటమే లక్ష్యంగా ప్రభుత్వ యంత్రాంగాన్ని వాడుకుంటోంది. ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజక వర్గాలలో ఇప్పటివరకు 43,512 ఓట్లు అక్రమంగా చేర్పించినట్టు ఎన్నికల సంఘం అధికారికంగా గుర్తించింది. అనధికారికంగా ఆ సంఖ్య భారీగానే వుంటుంది. విద్యార్హతలు తక్కువగా వున్నప్పటికీ గ్రాడ్యుయేషన్ పూర్తయినట్టు చూపించడం, ఒకే పేరుతో నాలుగైదు చిరునామాలు దరఖాస్తు చేయడం వంటి అక్రమాలు చోటుచేసుకున్నాయి. బోగస్ ఓట్లు చేర్పించేందుకు చాలా ప్రాంతాల్లో వాలంటీర్లు సహకరించారన్న ఆరోపణలు ఉన్నాయి. ఎన్నికల విధులకు వలంటీర్లను దూరంగా ఉంచాలన్న ఎన్నికల కమిషన్ ఆదేశాన్ని తుంగలో తొక్కారు. టీడీపీ నాయకులైన యనమల రామకృష్ణుడు, చింతకాయల అయ్యన్నపాత్రుడు దొంగ ఓట్ల చేరికకు సంబంధించిన ఆధారాలను బహిర్గత పరచారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక పరిశీలనలో పలు అక్రమాలు వెలుగు చూశాయి. కేవలం విశాఖ జిల్లాలోనే డిగ్రీ విద్యార్హత లేని 2,163 మంది ఓటర్లుగా నమోదయ్యారు. మరో 8,486 మంది పేర్లు ఒకటి కంటే ఎక్కువ సార్లు నమోదయ్యాయి. వలంటీర్లకు ఎన్నికల విధులేవీ అప్పగించవద్దంటూ రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులను ఆదేశిస్తూ ఎన్నికల సంఘం సెప్టెంబరు 13న ఉత్తర్వులు జారీ చేసింది. అవి అమలుకు నోచుకోలేదు. రాజకీయ పార్టీలు తమ పనితీరు ప్రాతిపదికగా ఎన్నికలలో ఓట్లు అడగటం సహజం. వైసీపీ ప్రభుత్వం అందుకు విరుద్ధంగా దొంగ ఓట్ల చేర్పించేందుకే అధిక ప్రాధాన్యం ఇస్తోంది. ఎన్నికల ప్రక్రియను అపహాస్యం పాల్జేస్తుంది. ఎన్నికలలో అక్రమాలకు తమకు సహకరించరనే అనుమానం వున్న వర్గాలను వైసీపీ ఇప్పటికే దూరం పెట్టింది. ఎన్నికల విధులకు ఉపాధ్యాయులను దూరంగా ఉంచాలనే యోచన ఆ క్రమంలో వచ్చిందే.

LISTEN WATCH

### అభిప్రాయం

పెరిగిన రైతు ఆత్మహత్యలకు వైసిపి విధానాలే కారణమా?



| అవును | కాదు | చెప్పలేం |
|---|---|---|
| 92% | 7% | 1% |

రేపటి ప్రశ్న : తుఫాను బాధిత రైతులను ప్రభుత్వం సకాలంలో ఆదుకుంటుందా?

### చైతన్య దీపిక




ఇదేం ఖర్మరా బాబూ!

## ప్రత్యేక హెూదా లేదు, పోలవరం ఇప్పట్లో రాదు

ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హెూదా ఇచ్చేది లేదని, అలాగే నిర్ణీత గడువులోగా పోలవరం ప్రాజెక్ట్ పూర్తి అవకాశాలు లేవని కేంద్ర ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది. ప్రత్యేక హెూదా అంశం ప్రస్తుత ఉనికిలోనే లేదని తేల్చి చెప్పింది. రాజ్యసభలో సోమవారం కొంతమంది సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా కేంద్రమంత్రి ఇంద్రజిత్ సింగ్ లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో ఈ విషయాలు తెలిపారు. వివిధ కారణాలు, ప్రత్యేక పరిస్థితుల రీత్యా గతంలో జాతీయ అభివృద్ధి మండలి కొని రాష్ట్రాలకు ప్రత్యేక హెూదా కల్పించింది. పోలవరం గడువులోగా పూర్తవుతుందా అని కొంతమంది సభ్యులు ప్రశ్నించగా షెడ్యూల్ ప్రకారం 2024 మార్చినాటికి పూర్తి కావాల్సి ఉందని కేంద్రమంత్రి తెలిపారు. కానీ వివిధ కారణాల దృష్ట్యా ఈ గడువులోగా ప్రాజెక్టు పూర్తి కావడం కష్టమని వెల్లడించారు.

కొత్త సొబగులతో **చైతన్యరథం**

తెలుగులో తొలి మల్టీమీడియా ఈ-పత్రికగా చైతన్యరథం ఇప్పటి నుంచి మిమ్మల్ని ఆకట్టుకోబోతోంది. తెలుగుదేశం పార్టీ భావజాలాన్ని ప్రతి ఇంటికి చేర్చడంతో పాటు, వర్తమాన అంశాలను ఆసక్తికరంగా మీ ముందుకు తీసుకురావటానికి చైతన్యరథం అధునాతన సాంకేతిక సొబగులతో రూపుదిద్దుకుంది. కొత్త రూపురేఖలపై మీ సలహాలను, అభిప్రాయాలను info@chaitanyaratham.org కి పంపండి.

LISTEN MORE

అమరావతి పేజీ 4



ఉద్యోగాల భర్తీకి వయోపరిమితి సడలించాలి

ప్రజావాణి పేజీ 9



ఫిర్యాదులొచ్చినా చర్యలెందుకు తీసుకోలేరు: పట్టాభి

జాతీయం పేజీ 11



గుజరాత్ ముఖ్యమంత్రిగా భూపేంద్ర పటేల్

ప్రత్యేకం పేజీ 14



జోరువానలోను సుస్వాగతం

ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/



వైసిపి అధికారంలో యువతకు ఉపాధి అవకాశాలు కనుచూపు మేరలో కానరావడం లేదు. రాష్ట్రం పరిస్థితి చూసి ఇక్కడ పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నాయి.

- గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే, విశాఖ నార్త్

ఇలాగైతే ఎలా?

తెలుసుకోండి

## బిసిల గురించి మాట్లాడే హక్కు జగన్‌కు లేదు

కురుపాం నియోజకవర్గ ఇన్చార్జి జగదీశ్వరి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. గ్రామాల్లో తిరుగుతూ కార్యక్రమం గురించి ప్రజలకు వివరిస్తూ, వారి సమస్యలను రాసుకున్నారు. రాష్ట్రంలో వైసిపి పాలన అధ్వాన్నంగా ఉందని, ప్రజలకు ధరల బాదుడు తప్పడం లేదన్నారు. రేషన్ కూడా సక్రమంగా పంపిణీ చేయడం లేదన్నారు. బిసిలను మోసం చేస్తున్న జగన్‌కు వారి గురించి మాట్లాడే అర్హత లేదన్నారు.

ఆలోచించండి

## ప్రభుత్వం బిసిలను పూర్తిగా విస్మరించింది

వైసిపి ప్రభుత్వం బీసీలను పూర్తిగా విస్మరించిందని విజయనగరం జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు దుర్గాసి కోటేశ్వరరావు ఆరోపించారు. బీసీలకు వైసిపి రుణాలు కూడా మంజూరు చేయడం లేదన్నారు. కొంతమందికి పదవులు అప్పజెప్పి కనీసం వారి గురించి పట్టించుకోవడం లేదన్నారు. బిసిలకు ఎటువంటి సౌకర్యాలు కల్పించలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. బీసీలంతా ఏకమవ్వాలన్నారు.

ఇదేం పాలన

## జగన్ పాలనలో పెరిగిన ధరలు, తరిగిన అభివృద్ధి

మన్యం జిల్లా సాలూరు, మక్కువ మండలం పెద్దవలస పంచాయతీలో శీబిల్లి, కాముడువలస, వీరడవలస గిరిజన గ్రామాలలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పొలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి పాల్గొన్నారు. జగన్ అక్రమ పాలన, పెరిగిన ధరలు, అభివృద్ధి లోపం, సంక్షేమ కొరత, కక్షసాధింపులు తెలుసుకోవాలని అని ఆమె ప్రజలను కోరారు.



# వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసేది టిడిపినే

- రాష్ట్రంలో పాలనంతా రివర్స్‌లో నడుస్తోంది
- భీమిలీ నియోజకవర్గ టీడీపి ఇన్‌చార్జి రాజబాబు

అయినాడ ఏతపేటలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ కోరాడ రాజబాబు రచ్చబండ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుని, వాటిని రాసుకుని సమస్యలపై రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమని, అప్పుడు సమస్యల్ని మనమే పరిష్కరించుకుందామని, దానికోసమే ఈ రచ్చబండ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలకు భరోసా కల్పించడం జరిగింది. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన జరుగుతోందని, అభివృద్ధి తిరోగమనంలో ఉందని దుయ్యబట్టారు. నిత్యావసరాలు, పెట్రోలు, డీజిల్ ధరలు విపరీతంగా పెంచేశారన్నారు. దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇవన్నీ వైసిపి ప్రభుత్వాని పట్టడం లేదని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుని, చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రిని చేస్తే ప్రజల కష్టాలు తీరుతాయని రాజాబాబు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపి పాలనలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు

విశాఖపట్నంలోని జిల్లా టిడిపి కార్యాలయంలో రాష్ట్ర టిఎన్‌టియుసి సమావేశం జరిగింది. రాష్ట్ర కమిటీ, పార్లమెంట్ అధ్యక్ష, కార్యదర్శులు హాజరయ్యారు. సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామ రాజు అధ్యక్షత వహించారు. వైసిపి పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు అన్నారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, విశాఖ అధ్యక్షుడు పల్ల శ్రీనివాసరావు, నాయకులు బండారు అప్పారావు, కోనేటి లెనిన్ బాబు, విల్లా రామ్మోహన్ కుమార్, నక్క లక్ష్మణరావు, అంబారు సింధు పాల్గొన్నారు.

డిమాండ్

### ఉక్కు ప్రైవేటీకరణ తక్షణం ఆపాలి

స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని, గంగవరం పోర్టు రాష్ట్ర వాటాను వెంటనే తిరిగి తీసుకోవాలని, భవన నిర్మాణ కార్మికుల, అన్ని పార్లమెంటరీ కమిటీలలో కార్మిక వ్యతిరేక విధానాలపై నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పలు తీర్మానాలు చేశారు.



## ఎన్నికలొస్తేనే వైసిపి అధినేత జగన్‌కు బిసిలు గుర్తొస్తారు

పార్వతీపురం నియోజకవర్గం, సీతానగరం మండలం చిన్నఅంకలాంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్చార్జ్ బొబ్బిలి చిరంజీవులు పాల్గొన్నారు. వైసిపి నుంచి 20 కుటుంబాలు టిడిపిలో చేరాయి. వారిని బొబ్బిలి చిరంజీవులు పార్టీలోకి ఆహ్వానించారు. వైసిపి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను బొబ్బిలి చిరంజీవులు ప్రజలకు వివరించారు. ఎన్నికల ముందు వైసిపి అధినేత జగన్‌కు బిసిలు, ఎస్టీలు, మైనార్టీలు గుర్తు వస్తారని, రాష్ట్రంలో సామాన్యుడు బతికేందుకు అవకాశం లేకుండా పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. చంద్రన్న పాలనలో సుభిక్షంగా ఉన్న రాష్ట్రం, జగన్ పాలనలో అధ:పాతాళానికి పోయిందని, రైతులను ఈ ప్రభుత్వం నిండా ముంచిందని, రైతు భరోసా కేంద్రాలను పేరుకే ఏర్పాటు చేసి మోసం చేసిందని దుయ్యబట్టారు. చంద్రన్న ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రాబోయే కాలంలో చంద్రబాబు నాయుడుని సీఎం చేయాలన్నారు.



LISTEN

విశాఖలో టిడిపి ఆఫీసులో రాష్ట్ర టియన్‌టియూసి సమావేశం జరిగింది. రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘు రామరాజు అధ్యక్షత వహించారు. రాష్ట్ర కమిటీ పార్లమెంట్ అధ్యక్ష, కార్యదర్శులు హాజరయ్యారు.

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/

వైసిపి ప్రభుత్వ నిరంకుశ, అరాచక పాలనకు ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. గిరిజనులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం.
– వరుపుల రాజా, ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి



సంక్షిప్తం

ఎదుర్కొందాం

## వైసిపి దుర్మార్గాలు తిప్పికొట్టేందుకు సిద్ధం కావాలి

రాబోయే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం అధికారం కోసం చేసే దుర్మార్గాలను తిప్పి కొట్టడానికి తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉందని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. తాటి పాకలో జరిగిన పార్టీ సమావేశంలో గొల్లపల్లి మాట్లాడుతూ గ్రామాలలో తెలుగుదేశం పార్టీకి విశేష స్పందన ఉందని, ప్రజలు టిడిపి వైపు చూస్తున్నారని అన్నారు. ఇదేమి ఖర్మ కార్యక్రమంలో ఇంటింటికి తిరుగుతున్నప్పుడు సీఎంగా ప్రజలు చంద్రబాబునే కోరుతున్నారు.

మద్దతుకోసం

## రాజమండ్రి 11వ డివిజన్‌లో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి

రాజమండ్రి సిటీ నియోజకవర్గం ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ శ్రీనివాస్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆదేశాలు మేరకు, క్లస్టర్ ఇంచార్జి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ శెట్టిబలిజ కన్వీనర్ కుడిపూడి సత్తిబాబు ఆధ్వర్యంలో 11వ డివిజన్‌లో ఇదేమి ఖర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. పార్టీ డివిజన్ అధ్యక్షులు కంటిపూడి రాజేంద్రప్రసాద్, రిగేటి సూరి బాబు, గరికిన రామారావు, కోర్పు రామారావు పాల్గొన్నారు.

ఆందోళన

## డ్రగ్స్ రాష్ట్రంగా మార్చేశారు: తెలుగు యువత

ఆంధ్రప్రదేశ్‌ను డ్రగ్ ఆంధ్రప్రదేశ్‌గా చేసిన ఘనుడు జగన్‌మోహన్‌రెడ్డి అంటూ పి.గన్నవరంలో తెలుగు యువత ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మాని డ్రగ్స్‌కు బానిసను చేస్తున్నాడన్నారు. అంబేడ్కర్, మహాత్మాగాంధీ విగ్రహాలకు పూలమల వేసి నిరసన తెలియచేసి పి.గన్నవరం పోలీసులకు వినతి పత్రం అందచేశారు. కార్యక్రమంలో చిలువూరి సతీష్, నక్కా సునీల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు తడిసి ముద్దయిన ధాన్యం, స్పందించని అధికారులు

-ఆర్డీవోకు వినతి పత్రం అందచేత
-టిడిపి ఉపాధ్యక్షుడు సత్యానందరావు

అకాల వర్షాలు కారణంగా కొత్తపేట నియోజకవర్గంలో రైతాంగం తీవ్రంగా నష్టపోయింది. వారిని ఆదుకోవాలని కోరుతూ రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. టిడిపి జిల్లా పార్టీ అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి, రాష్ట్ర టిడిపి తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, కొత్తపేట నియోజక అధ్యక్షుడు జక్కంపూడి వెంకటస్వామి పార్టీ నేతలతో కలిసి వినతిపత్రం అందించారు. సత్యానందరావు మాట్లాడుతూ వర్షాలకు కళ్ళాల్లోని ధాన్యం తడిసి ముద్దయింది. అయినా ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని సత్యానందరావు ఆగ్రహం వ్యక్తం చేశారు.



LISTEN

అకాల వర్షాలకు దెబ్బతిన్న రైతాంగాన్ని ఆదుకోవాలని కొత్తపేట ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేసి వినతి పత్రం అందచేస్తున్న టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు, పార్టీ నేతలు, కార్యకర్తలు

## ముంగండలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో సమస్యల వెల్లువ

బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం మండలం ముంగండ గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. పి గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు తోలేటి సత్తిబాబు, పెచ్చేటి పెద్ద, అంబటి భూలక్ష్మి కోటేశ్వరరావు, పితాని రాంబాబు తదితరుల ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా గన్నవరం నియోజకవర్గం కోఆర్డినేటర్ రెడ్డి అనంత కుమారి, నామన రాంబాబు, డొక్కా జగన్నాథంలు ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను పార్టీ పంపించిన పత్రంలో పూర్తి చేసి, వారి మొబైల్ ద్వారా మిస్డ్ కాల్ చేయించారు.

ఆదుకుంటాం

## ఇంటింటికి ఎమ్మెల్సీ అంగర

"ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా తిల్లపూడిలో ఎమ్మెల్సీ అంగర రామ మోహన్ ఇంటింటికి వెళ్లి ప్రజల కష్టం తెలుసుకున్నారు. దీనిలో భాగంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు కూడా అడిగి తెలుసుకున్నారు.

ఆవేదన

## ఉప్పలగుప్తంలో ఇదే ఖర్మ రాష్ట్రానికి విశేష స్పందన

అమలాపురం నియోజకవర్గం ఉప్పలగుప్తం మండలం కిత్తనచెరువు గ్రామంలో "ఇదేం కర్మ మన రాష్ట్రానికి" విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో అమలాపురం నియోజకవర్గం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, అమలాపురం పార్లమెంట్ ఇంచార్జి గంటి హరీష్ మధుర్ బాలయోగి, మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరి,అరిగేళ్ల నానాజీ, మాజీ జడ్పీటీసీ దేశంశెట్టి లక్ష్మి నారాయణ పోతుల బుజ్జి, గ్రామ కమిటి అధ్యక్షులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్ లు జిల్లా మరియు రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.



LISTEN

అత్తిలి మండల టిడిపి కార్యాలయంలో క్లస్టర్ ఇన్‌చార్జి, బూత్ కమిటీ కన్వీనర్లతో ఇదేం ఖర్మ రాష్ట్రానికి సంబంధించి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి.

# అమరావతి

చైతన్యరథం
https://www.telugudesam.org/

జగన్ పాలన ఏడ్చినట్టుంది. ఆయన అసమర్థ పాలన వల్ల ప్రతి ప్రాంతంలో అభివృద్ధి వెనుకబడింది. తిరువూరులో పరిస్థితి మరీ ఘోరంగా ఉంది.

- శావల దేవదత్, టిడిపి తిరువూరు ఇన్‌చార్జి



పోరుబాట

సమస్యలపై..

## జగన్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా వస్తున్న స్పందనే జగన్ ప్రభుత్వంపై ప్రజల్లో ఎంతటి వ్యతిరేకత ఉందో తెలియజేస్తోందని మాజీమంత్రి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. చిలకలూరిపేట రూరల్ మండలంలోని రామచంద్రపురంలో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి' నిర్వహించారు. ప్రత్తిపాటి పుల్లారావు ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. టిడిపి నేతలు భారీగా తరలివచ్చారు.

పాలనపై..

## దుర్మార్గ పాలనకు త్వరలోనే చరమగీతం

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా నరసరావుపేట పట్టణంలోని 03, 18 వార్డుల్లో శనివారం టిడిపి ఇన్‌చార్జి చదలవాడ అరవిందబాబు పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జోరువానలో సైతం అరవిందబాబుకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడే రోజు దగ్గర్లోనే ఉందన్నారు.

డ్రగ్స్‌పై..

## గంజాయి సరఫరా చేస్తున్న వారిపై కేసులు పెట్టాలి

రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ వాటిని సప్లై చేస్తున్న వారిపై నార్కోటిక్ కేసులు నమోదు చేయాలని టిడిపి నాయకులు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు సూచన మేరకు సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగు యువత ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఈ ఫిర్యాదు చేశారు. తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పేరు చెడగొడుతున్న వారిని వదిలిపెట్టకూడాదన్నారు.

# మైలవరంలో దేవినేని ఉమా నిరసన : అరెస్టుతో ఉద్రిక్త పరిస్థితులు

బైఠాయింపు

మైలవరంలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ మాజీమంత్రి దేవినేని ఉమా రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. ఓ దశలో పోలీసులకు, దేవినేని ఉమాకు, టిడిపి శ్రేణులకు మధ్య వాగ్వాదం తీవ్రస్థాయిలో జరిగింది. చివరికి పోలీసులు దేవినేని ఉమాను అరెస్టు చేసి మైలవరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అంతకుముందు దేవినేని ఉమా మాట్లాడుతూ వారం నుంచి రైతులు ధాన్యం రాశులను ఆరబోసి, ఆకాశం వైపు చూస్తున్నారని, తుఫాను కారణంగా పంట నాశనమైందన్నారు. మొలకెత్తిన వరిని ఎవరు కొంటారని ప్రశ్నించారు. మార్కెట్ యార్డుకు రంగులు వేసుకోవడంలో ఉన్న శ్రద్ధ ధ్యానం కొనుగోలు చేయడంలో లేదా అని మండిపడ్డారు. పట్టిసీమ నీరు తగిలితే కృష్ణా డెల్టాలో పంటలు బాగా పండేవని, కానీ, పట్టిసీమకు నేటి పాలకులు బూజు పట్టించారన్నారు. తుఫాను బాధిత రైతులందరికీ న్యాయం జరిగే వరకూ టిడిపి శ్రేణులు పోరాడుతూనే ఉంటాయని, తక్షణం ప్రభుత్వం స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఏదీ కనువిప్పు

### కళ్లు తెరిచి రైతు కష్టాలు చూడండి..

'తాడేపల్లిలో కూర్చుని పబ్జీ ఆడుకోవడం కాదు. సీఎం కళ్లు తెరిచి రైతులు పడే కష్టాన్ని చూడాలి. మార్కెట్ యార్డులోకి వచ్చిన ప్రతి గింజా కొనాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. మద్దతు ధర ఇవ్వాల్సిందే.' అని ఉమా పేర్కొన్నారు.



LISTEN

సెమీ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా విజయవాడ రాజీవ్‌నగర్‌లోని ఉడా కాలనీ, వాంబేకాలనీలోని నాలుగు చర్చిల్లో క్రైస్తవ మహిళలకు చీరలు పంచుతున్న మాజీ ఎమ్మెల్యే బొండా ఉమా



LISTEN

తడిసిన, రంగుమారిన, మొలకెత్తిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సోమవారం మైలవరం మార్కెట్ యార్డులో రహదారిపై బైఠాయించి నిరసన తెలియజేస్తున్న మాజీమంత్రి దేవినేని ఉమా

మండిపాటు

## ఉద్యోగాలకు గరిష్ఠ వయోపరిమితిని సడలించాలి: లోకేష్



పోలీసు ఉద్యోగ నియామకాలకు గరిష్ఠ వయోపరిమితిని ఐదేళ్లకు సడలించాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ డిమాండ్ చేశారు. ఏటా పోలీసుశాఖలో ఖాళీలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టిన వైసీపీ సర్కారు, మూడున్నరేళ్ల తర్వాత పోలీసు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిందని విమర్శించారు. ఏళ్ల తరబడి పోలీసు ఉద్యోగం కోసం శిక్షణ తీసుకుంటున్న యువతకు ఈ నోటిఫికేషన్ వేదన కలిగిస్తోందని అన్నారు. వయోపరిమితి నిబంధన వలన ఎంతోమంది అనర్హులుగా మారిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పొరుగున ఉన్న తెలంగాణ రాష్ట్రం పోలీస్ శాఖ ఉద్యోగాలకు 5 సంవత్సరాల గరిష్ట వయో పరిమితి సడలింపును ఇచ్చిన విషయం పరిగణనలోకి తీసుకుని ఏపీలో కూడా వయోపరిమితి సడలింపు ఇవ్వాలని కోరారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# దక్షిణ కోస్తా



రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలి. సకాలంలో ధాన్యం కొనుగోలు చేయాలి. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి, రైతులకు డబ్బు చెల్లించాలి.
- కురుగొండ్ల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే

## మంచి పని

ఆపదలో...

### తుఫాను బాధితులకు భోజన వసతి

తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు కందుకూరు పట్టణం 1వ వార్డు ఎస్టీ కాలనీని వరద నీరు ముంచెత్తింది. ఇళ్లలోకి నీళ్లు రావడంతో కాలనీవాసులు కనీసం వంట చేసుకోవడానికి కూడా అవకాశం లేక ఇబ్బంది పడుతున్నారు. కందుకూరు నియోజవర్గ టిడిపి ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కాలనీవాసులకు చక్కటి భోజనం వసతి ఏర్పాటు చేశారు.

ఇలాగైతే ఎలా

### వైసిపి ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తోంది

నెల్లూరు రూరల్ 29వ డివిజన్ పరిధిలోని మహాత్మా గాంధీ నగర్, వీవర్స్ కాలనీ, తదితర ప్రాంతాల్లో టిడిపి యూనిట్ ఇంచార్జ్ షేక్ అస్లాం ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను స్థానిక ప్రజలకు వివరించారు. వైసిపి ఇచ్చిన హామీలను ప్రజలను మోసం చేసిన విధానాన్ని తెలియజేశారు.

పిలుపు

### వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించండి

నెల్లూరు పార్లమెంట్ మీడియా కో- ఆర్డినేటర్ జలదంకి సుధాకర్ ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం గొల్లకందుకూరులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. అనంతరం ప్రజాభిప్రాయం సేకరించారు. వైసిపి పాలనలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సుధాకర్ కోరారు.



LISTEN

రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ తరలింపు అడ్డుకోవాలని గిద్దలూరు పోలీస్ స్టేషన్‌లో వినతి పత్రాన్ని సమర్పిస్తున్న తెలుగు యువత నాయకులు

# గంజాయి, డ్రగ్స్ స్మగ్లింగ్‌లో రాష్ట్రం ప్రథమ స్థానం ఆందోళనకరం

ఇదెక్కడి పాలన

ఒకప్పుడు దేశం మొత్తానికి బియ్యం ఎగుమతి చేస్తూ అన్నపూర్ణగా పేరొందిన ఆంధ్రప్రదేశ్‌ను నేడు జగన్ పాలనలో గంజాయి, డ్రగ్స్ స్మగ్లింగ్‌లో రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉన్నట్లు స్మగ్లింగ్ ఇన్ ఇండియా నివేదికలో కేంద్రం బట్టబయలు చేసిందని తెలుగు యువత నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జడపల్లి దయాకర్‌గౌడ్, మాజీ తెలుగు యువత కార్యదర్శి బాణా శ్రీనివాసులురెడ్డి విమర్శించారు. 2021- 22 ఏడాదిలో దేశంలో పట్టుబడిన డ్రగ్స్‌పై కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ విడుదల చేసిన నివేదికలో మిగిలిన రాష్ట్రాల కంటే ఏపీలో అత్యధికంగా కేంద్ర బలగాలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొందన్నారు. టిడిపి హయాంలో ఈజ్ ఆఫ్ డూయింగ్, ఎంజీఎన్, ఆర్ఈజీఎస్ పనుల వంటి వాటిలో ఏపీ నెం.1 స్థానంలో ఉంటే నేడు గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణాలో నెం.1 స్థానంలో ఉందన్నారు. జగన్ పాలనలో ఏపీ నుంచి గంజాయి, మత్తు పదార్థాలు కొరియర్, ఆన్‌లైన్ షాపింగ్‌ల ద్వారా విదేశాలకు సైతం రవాణా జరుగుతోందని స్పష్టమవుతుందన్నారు. నేడు రాష్ట్రాన్ని గంజాయి, డ్రగ్స్, నకిలీ మద్యం మాఫియాలకు అడ్డాగా మార్చి ప్రజలను దోచుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు అవకాశాలు లేకుండా పోయాయని, పరిశ్రమలు కూడా వెనక్కు వెళ్లిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వైసిపి పాలన చరమగీతం పాడాలని కోరారు.

డిమాండ్

### తక్షణమే రైతులను ఆదుకోవాలి

వైసిపి అధ్వాన్న పాలనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దయాకర్, శ్రీనివాసులురెడ్డి విమర్శించారు. మాండూస్ తుపాను వల్ల నష్టపోయిన రైతాంగాన్ని తక్షణం ప్రభుత్వమే ఆదుకోవాలని, నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.



LISTEN

ఆరుగాలం కష్టపడి పండించిన పంట కోతకొచ్చే సమయంలో వానలు పడటం రైతుకు తీరని ఆవేదన మిగిల్చింది. మాండూస్ తుపాను కారణంగా ప్రకాశం జిల్లాలో వర్షాల ధాటికి నేలవాలిన వరి పంట.

### ప్రభుత్వం తక్షణమే రైతులను ఆదుకోవాలి

బాపట్ల నియోజకవర్గంలో మాండూస్ తుఫాను వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ డిమాండ్ చేశారు. తుపాను ప్రభావంతో నియోజకవర్గంలో రైతులు నష్టపోయారన్నారు. బలమైన ఈదురుగాలులతో దాదాపు 10వేల ఎకరాలలో పంట నెలకొరిగిందిని, 7వేల ఎకరాలలో పండిన పంట ధాన్యం ఓదేలు మీద ఉండగా తడిసిపోయిందన్నారు. నష్ట పోయిన వారందరికి ప్రభుత్వం తక్షణమే తగిన నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలన్నారు. నష్ట నివారణ చర్యలు చేపట్టాలన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న వైసీపీని ఇంటికి సాగనంపాలి. కర్నూలులో చంద్రబాబుకు వచ్చిన ప్రజాదరణ చూసి ఓర్వలేక కుట్ర రాజకీయాలకు తెరతీశారు.

– కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు



సంక్షిప్తంగా..

ఆవేదన

## మత్తు పదార్థాల నుంచి యువతను కాపాడండి

రాష్ట్రంలో విచ్చలవిడిగా దొరుకుతున్న గంజాయి, డ్రగ్స్ మాఫియాను అరికట్టాలని, యువత మత్తుకు బానిస కాకుండా చూసుకోవాలని రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు మూడో పట్టణ పోలీస్ స్టేషన్‌లో సోమవారం వినతిపత్రం అందించారు. రాష్ట్రంలో డ్రగ్స్ మాఫియాను అరికట్టాలని కోరారు. స్థానిక తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.

అభ్యర్థన

## తుఫాను బాధితులను ఆదుకోండి : టిడిపి

పాడైపోయిన పంటలను ప్రభుత్వం కొనాలని, మాండుస్ తుఫాను బాధితులను ఆదుకోవాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా అన్నారు. రాయచోటిలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తుఫాను ప్రభావంతో చిత్తూరు, తిరుపతి, కడప, అనంతపురం, నెల్లూరు, గుంటూరు, కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాల్లో పంటలు పాడయ్యాయని, నష్టపరిహారం అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

కాలినడకన..

## మడకశిర నుంచి తిరుపతికి పాదయాత్ర

లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ మడకశిర పట్టణంలో వెలిసిన కోట లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి తిరుపతికి వెళ్తున్న 150 మంది భక్తుల పాదయాత్రను సోమవారం టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి ప్రారంభించారు. టిడిపి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, క్లస్టర్ ఇన్‌చార్జి నాగరాజు, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు తిమ్మరాజు, ఇతర భక్తులు పాల్గొన్నారు.




LISTEN

రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాలివ్వకుండా, మత్తుకు బానిసలుగా మారుస్తున్నారంటూ గుత్తికొండ కలెక్టరేట్ వద్ద సోమవారం వినూత్నంగా నిరసన తెలియజేస్తున్న తెలుగు యువత నాయకులు

ఆవేదన

## ధరల పెరుగుదలతో ఇబ్బందుల్లో ప్రజలు: సుగుణమ్మ

అన్ని వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోవడం కారణంగా సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారని, ఆదుకోవాల్సిన రాష్ట్రం ప్రభుత్వం పట్టించుకోకుండా ఉందని టిడిపి తిరుపతి ఇన్‌చార్జి మన్నూరు సుగుణమ్మ మండిపడ్డారు. 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి..' కార్యక్రమం తిరుపతిలోని 24వ డివిజన్‌లో జరిగింది. సుగుణమ్మ ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జి బుల్లెట్ రమణ, నగర ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్, 24వ వార్డు అధ్యక్షుడు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిలో తెలుగు యువత నిరసన : నాయకుల అరెస్టు, ఉద్రిక్తత

రాష్ట్రాన్ని మద్యానికి బానిసగా మార్చారని, ఉపాధి కల్పించట్లేదంటూ పెద్ద ఎత్తున ఆందోళన

తిరుపతిలో సోమవారం ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా ఏరులై పారుతోందని, యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించకపోవడంతో చాలామంది డ్రగ్స్‌కు బానిసలుగా మారుతున్నారంటూ తెలుగు యువత నాయకులు నిరసనకు దిగారు. తిరుపతిలో సిమ్ సర్కిల్‌లోని వివేకానంద విగ్రహం వద్ద ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కార్యక్రమాలకు కో ఆర్డినేటర్ రవి నాయుడు మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటు ద్వారా పెట్టుబడులు తీసుకురావడం మాని, యువత ఎక్కడ ఉద్యోగాలు అడుగుతుందోనని వారందరినీ డ్రగ్స్, గంజాయిలోకి దించుతున్నారని ఆరోపించారు. తిరుపతి వంటి పవిత్ర ప్రాంతంలోనూ గంజాయి దొరుకుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. 20 లక్షల మంది యువతను మద్యానికి బానిస చేస్తున్న ప్రభుత్వం ఇదని ఆరోపించారు. వైసీపీ నాయకులకు గంజాయి ప్రధాన ఆదాయ వనరుగా మారిందని మండిపడ్డారు. రాష్ట్రంలో పోలీసులు ఎన్ని కేసులు పెట్టారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు

అక్రమంగా..

## తెలుగు యువత నేతల అరెస్టు

నిరసనకు దిగిన తెలుగు యువత నేతలను పోలీసులు అరెస్టు చేశారు. పలు ప్రాంతాల్లో తిప్పి, చివరకు అలిపిరి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తెలుగు యువత నేతల అరెస్టును టిడిపి నేతలు ఖండించారు.



LISTEN

నీరు లేక రెండు రోజులుగా ఇబ్బంది పడుతున్న శ్రీకాళహస్తిలోని చుక్కలనిడిగల్లుకు ట్యాంకర్ పంపిన టిడిపి నేత వెంకట సుధీర్‌రెడ్డి

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/



"జగన్ పాలనలో అన్ని రంగాలు నిర్వీర్యమైపోయాయి. ప్రభుత్వం పెట్టిన నిబంధనలతో రైతాంగం అల్లాడిపోతుంది. చేసిన అప్పులు కట్టలేక ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితి దాపురించింది.

- కొల్లు రవీంద్ర, మాజీ మంత్రి



LISTEN

పామూరు మండలం వగ్గంపల్లిలో తుఫాన్ వలన నష్టపోయిన శనగ పంటను మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పరిశీలించారు. రైతులను ఆదుకోవాలి డిమాండ్ చేశారు.

పరిశీలన

## రైతులను వెంటనే ఆదుకోవాలి: రాజా

తుపాను ప్రభావంతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని టీడీపీ పామర్రు నియోజకవర్గ నేత వర్ల కుమార్ రాజా డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మొవ్వ మండలంలోని పొలాలను పరిశీలించారు. వరి కోతలు కోసి పనలు మీద ఉన్న వరి పంట పూర్తిగా నేలకొరిగింది. వర్షపు నీరు కూడా బయటకు పోయే అవకాశం లేకపోవడంతో గింజలు కుళ్ళిపోయి మొలకలు వస్తాయని అన్నదాతలు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు.



ఇదేం ఖర్మ

## ఆంధ్ర రాష్ట్రానికి పట్టిన శని జగనే: కాగిత విమర్శ

ఆంధ్ర రాష్ట్రానికి పట్టిన శని జగనే అని పెడన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. టీడీపీ ఆధ్వర్యంలో జరుగుతున్న 'ఇదేం ఖర్మ' కార్యక్రమం బంటుమిల్లిలో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రానికి పట్టిన శని వదలాలంటే జగన్మోహన్‌రెడ్డిని అధికారంలో నుంచి దించాలని నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. జగన్ పాలనలో ప్రజలు విసిగిపోయారని, రైతులను నట్టేలా ముంచిన ఘనత జగన్‌దే అన్నారు. కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. ఈ కార్యక్రమంలో ఎం.డి నూరు అంగర రంగనాథ్, మండల పార్టీ అధ్యక్షుడు కూనపరెడ్డి వీరబాబు, ప్రధాన కార్యదర్శి బొర్ర కాశీ తదితరులు పాల్గొన్నారు.

ఏపీకి మొండిచేయి

## పోలవరంపై కొనసాగుతున్న అనిశ్చితి

జగన్ ప్రభుత్వం మోసం మరోసారి బట్టబయలు

హోదా ఇచ్చేది లేదని కేంద్రం స్పష్టీకరణ

రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టుకు సవరించిన అంచనాల ప్రకారం నిధుల విడుదల అంశాలపై సోమవారం నాడు పార్లమెంటు చర్చ జరిగింది. తెలుగుదేశం, వైసీపీలకు చెందిన సభ్యులు వీటిపై మంత్రులను పలు ప్రశ్నలు అడిగారు. అందుకు మంత్రులు రాతపూర్వకమైన సమాధానమిస్తూ ఈ ప్రశ్నలకు ప్రణాళికేతర వివరాలను వెల్లడించారు. రెండు అంశాల్లో కూడా కేంద్రం నుంచి వ్యతిరేక సమాధానాలు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. రాష్ట్రాల అవసరాల మేరకు నిధుల బదలాయించేందుకు 14వ ఆర్థిక సంఘం అనేక అంశాలను పరిగణలోకి తీసుకుంది. ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకే 2015-20 మధ్య రాష్ట్రాలకు పంచే పన్నుల వాటాను 32 శాతం నుంచి 42 శాతానికి కేంద్రం పెంచింది. దీనికి కొనసాగింపుగా 15వ ఆర్థిక సంఘం కూడా 41శాతం పన్నుల వాటాను సిఫార్సు చేసింది. నిధుల పంపిణీ ద్వారా వీలైనంత మేరకు ప్రతి రాష్ట్రానికి వనరుల అందించేందుకు కేంద్రం ప్రయత్నం చేస్తోంది. నిధుల పంపిణీ తరువాత కూడా వనరుల లోటు ఉండే రాష్ట్రాలకు రెవెన్యూ లోటు పూర్తించేందుకు గ్రాంట్స్ అందిస్తోందని కేంద్ర మంత్రి వివరించారు. 2019 కి ముందు కేంద్ర ఏం చెప్పిందో, ఇప్పుడు కూడా అదే చెప్పింది. ఈ విషయంలో జగన్ ప్రభుత్వం ఆనాన్న ఏడ్చిమోసం చేసిందని మరోసారి వెల్లడైంది. అంతేకాదు, ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం కూడా ఇప్పట్లో పూర్తి కాదని కేంద్రం చెప్పింది. నిర్దిష్ట గడువులోగా పోలవరం పూర్తి కావడం కష్టమని స్పష్టం చేసింది. ఈ మేరకు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, ఖర్చు, జాప్యంపై రాజ్యసభలో వైసీపీ ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ అడిగిన ప్రశ్నకు కేంద్ర జలశక్తిశాఖ సహాయ మంత్రి బిశ్వేశ్వర్ టుడు సమాధానం ఇచ్చారు. వివిధ కారణాల దృష్ట్యా 2024 మార్చి గడువులోగా ప్రాజెక్టు పూర్తి కావడం కష్టమని స్పష్టం చేశారు.

ఆగ్రహం

## ప్రభుత్వం అన్నింటా విఫలం: దివాకర్‌రెడ్డి

రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అన్నింటా విఫలమైందని మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ దివాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో మాట్లాడుతూ జగన్ ఎన్నికల్లో హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన తరవాత అన్ని వర్గాల వారిని మోసం చేశారన్నారు. రాబోయే కాలంలో టీడీపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. టీడీపీ, అంజనేయులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలి: మండలి

తుపాను ప్రభావంతో తీవ్రంగా నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం న్యాయం చేయాలని మాజీ ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. సోమవారం చల్లపల్లి మండలం రాముడుపాలెం, పురిటిగడ్డ, మేకావారిపాలెం తదితర గ్రామాల్లో తుపాను వల్ల దెబ్బతిన్న వరి పంటను, రైతులను ఆయన పరిశీలించారు. తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలోని వైసీపీ ఉన్నతాధికారులో జరిగిన అవినీతే నేడు రైతుల దుస్థితికి కారణమని ఆయన ధ్వజమెత్తారు.



LISTEN

వర్షానికి తడిచిన పంటను పరిశీలిస్తున్న మండలి బుద్ధప్రసాద్, టీడీపీ నేతలు

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

2001



పార్లమెంట్ జరిగే సమయంలో టెర్రరిస్ట్ దాడి జరిగింది. ఆ దాడిలో పార్లమెంట్ వారంతా భద్రతా సిబ్బంది చేతిలో హతమయ్యారు.

40 వసంతాల తెలుగుదేశం

# చైతన్యరథం

మంగళవారం, 13 డిసెంబర్ 2022

1923 100 2023

శతజయంతి

ఎన్ టి రామారావు



1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించిన సందర్భంలో ప్రజలను ఉత్తేజపరుస్తూ పార్టీ ప్రచారం కోసం తీసిన ఎన్టీ రామారావు చిత్రం

## పోలవరం బకాయి రాబట్టడంలో విఫలం

పోలవరం సవరించిన అంచనాల ప్రకారం నిధులు రాబట్టడంలో జగన్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. చంద్రబాబు ప్రభుత్వం పెరిగిన అంచనాల ప్రకారం సాయాన్ని అర్జిస్తే కావాలని ఎక్కువ చెబుతున్నారని అప్పుడు ప్రతిపక్షంగా ఉన్న వైసీపీ ఫిర్యాదు చేసింది. దాని ఫలితం ఇప్పుడు రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతోంది. "పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి 2019 నుంచి ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం రూ.6,461.88 కోట్లు ఏపీ ప్రభుత్వానికి విడుదల చేసింది. 2013-14 అంచనాల ప్రకారం పోలవరం నిర్మాణ వ్యయం రూ. 29,027.95 కోట్లు. 2017-18 అంచనాల ప్రకారం రూ. 47,725.74 కోట్లకు పెరిగింది. 2016లో కేంద్ర ఆర్థిక శాఖ ఆమోదం మేరకు 100 శాతం ఇరిగేషన్ కాంపోనెంట్ నిధులను కేంద్రం తిరిగి చెల్లిస్తుంది. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం చెల్లించాల్సిన మొత్తం రూ. 15,667.90 కోట్లు కాగా, ఇందులో ఇప్పటికే రూ. 13,226.04 కోట్లు ఏపీ ప్రభుత్వానికి చెల్లించాం. చెల్లించాల్సిన బ్యాలెన్స్ రూ. 2,441.86 కోట్లు మాత్రమే" అని టీడీపీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి బిశ్వేశ్వర్ టుడు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. పోలవరం ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడి వంటిది. రాష్ట్రం మొత్తానికి ఈ ప్రాజెక్టు లాభదాయకంగా ఉపయోగపడుతుంది. సవరించిన అంచనాలను ఆమోదించి అందుకు అనుగుణంగా నిధులను కేటాయించాలని టీడీపీ ఎంపీ గల్లా జయదేవ్ పార్లమెంటులో కోరారు.

## మహిళా కమిషన్ వింత ధోరణి

రాష్ట్రంలో మహిళా కమిషన్ పనితీరు ఎంతో వింతగా, తీవ్ర విమర్శలకు తావిచ్చేదిగా ఉంది. ముఖ్యమంత్రి, ఆయన భార్యపైన సామాజిక మాధ్యమాల్లో ఎవరైనా వ్యాఖ్యలు చేయగానే ఆ కమిషన్ చైర్‌పర్సన్‌కు పదవి గుర్తుకు వస్తోంది. మహిళలు తీవ్రమైన అన్యాయాలకు గురైనా, ప్రాణాలు కోల్పోయినా ఆమె పట్టించుకోరు. తెలుగుదేశం, ఇతర పార్టీల నేతలకు నోటీసులు ఇవ్వాలంటే ఎక్కడ లేని ఉత్సాహం ప్రదర్శించే మహిళా కమిషన్ ఆత్మ విమర్శ చేసుకోవాలి. ఆడ బిడ్డలకు జరుగుతున్న అన్యాయాలపై స్పందించని ప్రభుత్వం, అధికారులకు ఎన్ని నోటీసులు ఇచ్చిందో ఒక్కసారి మననం చేసుకుంటే బాగుంటుంది.

## సొంత పత్రిక మార్కెటింగ్‌కు రాజముద్ర




ఎస్.ఎస్.ప్రసాద్

అధికారపార్టీ సంక్షేమం విషయంలో ప్రజలను మభ్య పెడుతోంది. సంక్షేమ పథకాల పేరుతో పేదలకు పప్పుబెల్లాలు పంచుతూ, ఆ పేరుతో సొంత ఖజానా నింపుకుంటోంది. ముఖ్యమంత్రి 'బటన్' నొక్కిన ప్రతిసారీ పేదల ఖాతాల్లో డబ్బు ఎంతమందికి జమ అవుతుందనేది పక్కనపెడితే, అధికార పార్టీ పత్రికకు కాసుల వర్షం కురిపిస్తోంది. ఇది చాలదన్నట్టు ఆ పత్రిక మార్కెటింగ్ కు సైతం రాజముద్ర వేసింది. ఇష్టం ఉన్నా లేకున్నా ఆ పత్రిక విధిగా కొనాల్సిందే. అందుకోసం ప్రత్యేక అలవెన్స్ సైతం మంజూరైంది. ప్రభుత్వ ఉద్యోగులకు న్యాయబద్ధంగా రావలసిన




అలవెన్స్ లు మంజూరుకు నిధుల అడ్డంకి ఉన్నా, సొంత పత్రిక కొనుగోలుకు ఆఘమేఘాల మీద విడుదలవుతాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రెండున్నర లక్షలమంది వాలంటీర్లకు ఈ విధమైన 'ఆఫర్' ఇప్పటికే అందుతుంది. తాజాగా దానిని మరో లక్షన్నర మంది సచివాలయ ఉద్యోగులకూ వర్తింప చేశారు. పత్రికా ప్రకటనల రూపంలో వంద కోట్లకు బటన్ నొక్కితే, అధికారిక మార్కెటింగ్ ద్వారా మరో 60 కోట్ల రూపాయలు 'సొంత' పత్రిక ఖాతాలో జమ అవుతాయి. ఈ విధంగా సంక్షేమం పేరుతో పేదలకు అందే లబ్ధితో పాటు సొంత పత్రికకు అందే ప్రయోజనాల భారమూ ప్రభుత్వ ఖజానాపై పడుతుంది. గ్రామ, వార్డు స్థాయిలో ఏర్పాటు చేసిన సచివాలయాలు నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. కొన్నిచోట్ల అద్దె చెల్లించక పోవటంతో ఆయా భవన యజమానులు సచివాలయాలకు తాళం వేసిన సంఘటనలూ చోటుచేసుకున్నాయి. సొంత పత్రిక మార్కెటింగ్ కోసం కేటాయించే నిధులు సచివాలయాల నిర్వహణ కోసం కేటాయిస్తే వాటి పనితీరు మరింత మెరుగుపడేందుకు ఆస్కారముంటుంది. రాష్ట్రవ్యాప్తంగా 15 వేల గ్రామ, వార్డు సచివాలయాలు న్నాయి. ఒక్కొక్క సచివాలయంలో 10 మంది 15 మంది ఉద్యోగులు ఉంటారు. వాటిద్వారా 540 సేవలందిస్తామని ఘనంగా ప్రకటించారు. వాటి నిర్వహణ, సమస్యలను గాలికొదిలేశారు.

WATCH

LISTEN

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



> వలంటీర్ల వ్యవస్థను ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోంది. టీడీపీ అధికారంలోకి వస్తే వలంటీర్లను ఉద్యోగాలను తీసేస్తారనడం అబద్ధం. చంద్రబాబు ఏది మంచికి ఉద్యోగాలు ఇస్తారు తప్ప ఎవరినీ తొలగించరు. - వర్ల రామయ్య

## ఏమన్నారంటే



### రెండు రాష్ట్రాల కలయికపై సజ్జలకు బుద్ధి ఉందా: అయ్యన్న

తెలుగు రాష్ట్రాలకు సంబంధించి ప్రభుత్వ సలహాదారు సజ్జల వ్యాఖ్యలపై టీడీపీ నేత అయ్యన్నపాత్రుడు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ రెండు రాష్ట్రాల కలయికపై సజ్జలకు బుద్ధి ఉండే మాట్లాడుతున్నారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సజ్జల రామకృష్ణారెడ్డికి అసలు ఏమి తెలుసని ప్రశ్నించారు. రెండు రాష్ట్రాలు విడిపోయాయి ఇప్పుడు సజ్జల ఎలా కలుపుతారని అన్నారు. వైసీపీ డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతోందని ఆరోపించారు. గత మూడేళ్ల నుంచి రైతులు అవస్థలు పడుతున్నారని రైతులకు ఐదేళ్లు ఖర్మ అని సెలవిచ్చారు.



### ఫిర్యాదులొచ్చినా చర్యలెందుకు తీసుకోలేదు: పట్టాభి

సంకల్పసిద్ధి స్కామ్‌పై బోలెడు ఆధారాలతో నెల రోజుల ముందే సీఐడీకి ఫిర్యాదులు వచ్చినా ఎందుకు చర్యలు తీసుకోలేదో సీఐడీ చీఫ్ సమాధానం చెప్పాలని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పట్టాభిరామ్ డిమాండ్ చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కోట్లకోట్ల రూపాయలు పోగొట్టుకున్న సంకల్ప సిద్ధి బాధితులకు సీఐడీ చీఫ్ సునీల్ కుమార్ ఏం జవాబు చెబుతారు? సకాలంలో సీఐడీ చర్యలు చేపట్టి ఉంటే ఇంత నష్టం జరిగి ఉండేదా? అని ప్రశ్నించారు. ఆర్థిక నేరాలను అరికట్టి అసలు దొంగల్ని శిక్షించాల్సిన సీఐడీ, అమాయకుల్ని వేధిస్తూ తాడేపల్లి ప్యాలెస్‌కు ఊడిగం చేస్తుందని మండిపడ్డారు. రాష్ట్రంలో సీఐడీ బాధితుల సంఖ్య పెరిగిపోతున్నారు.



### జగనే ఈ రాష్ట్రానికి పట్టిన పెద్ద దరిద్రం: సోమిరెడ్డి

జగన్ ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా వరి, పత్తి, మిరప, ఇతర వాణిజ్య పంటలు వేసిన రైతులంతా దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. కరువు కబోదులు చెబుతూ, మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పలుగ్యాస్‌తో మరీ టీడీపీ అధినేతపై విమర్శలు చేస్తూ, సమస్యల్ని పక్కదారి పట్టించాలని చూస్తున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మాండూస్ తుఫాన్ ధాటికి రాష్ట్ర రైతాంగానికి తీవ్రమైన నష్టం వాటిల్లితే, నష్ట నివారణ చర్యలు చేపట్టకుండా, వ్యవసాయం అంటే ఏమిటో తెలియని వ్యవసాయమంత్రి కబోదులు చెబుతూ కాలయాపన చేస్తున్నారన్నారు.



### జగన్ ముమ్మాటికి దళిత ద్రోహి: మాజీ మంత్రి ఆనంద్‌బాబు

దళితుడిని హత్య చేసిన ఎమ్మెల్సీ అనంతబాబును వెనకేసుకొస్తున్న జగన్ ముమ్మాటికీ దళిత ద్రోహి అని మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు అన్నారు. అనంతబాబు బెయిల్ రావడానికి ప్రభుత్వ సహకారం ఉందన్నారు. దళితుల ఓట్లతో గద్దె నెక్కిన జగన్, దళితులపై వివక్ష చూపుతున్నారన్నారు. రాజకీయ పదవుల కోసం తనకు అండగా ఉన్నవారంటూ దళితులను ఏ విధంగా ఇబ్బందులు పెడుతున్నారో రాష్ట్రం మొత్తం గమనిస్తున్నారన్నారు. అనంతబాబు చేసిన హత్య దారి పట్టించడానికి అతడు వచ్చిన కేసులో గందరగోళం సృష్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఇదేం ఖర్మ




LISTEN

వైసీపీ పాలనలో బీసీలపై దాడులు, హత్యలు ఎక్కువయ్యాయి. బీసీలకు సరైన గుర్తింపు రావాలంటే చంద్రబాబు రావాల్సిందే.




LISTEN

కేంద్రం పంపిన నిధులను వైసీపీ ప్రభుత్వం దారి మళ్లించింది. మేయర్లు, ఛైర్మన్లు, సర్పంచ్‌లను నిర్వీర్యం చేసింది జగన్ ప్రభుత్వం. 'ఇదేం ఖర్మ' జనాలకు.

# వసతిగృహాల్లో గజ గజ

## సదుపాయాలు అందించడంలో చేతులెత్తేసిన ప్రభుత్వం




విద్యాశాఖలో అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల్లో వసతుల కల్పనపై చిన్న చూపు చూస్తోంది. విద్యార్థులకు ఇవ్వాల్సిన మౌలిక సదుపాయాలు ఇవ్వడంలేదని విద్యార్థులు, తల్లిదండ్రులు వాపోతున్నారు. సంక్షేమ వసతిగృహాల్లో విద్యార్థులు చలికి గజగజ వణుకుతున్నారు. ప్రస్తుతం చలి తీవ్రత పెరిగింది. ఇప్పటివరకు ప్రభుత్వం ఈ పిల్లలకు దుప్పట్లు పంపిణీ చేయలేదు. రెండేళ్లుగా కార్పెట్లు కూడా అందజేయడం లేదు. దీంతో ఓ వైపు చలి, మరోవైపు దోమల బెడదతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రంతా జాగారమే. విలవిలలాడుతున్నారు. ఒక్కో దుప్పటిని ఇద్దరు, ముగ్గురు కప్పుకుంటున్నారు. కొన్నిచోట్ల బాలికల వసతి గృహాల్లో బాత్‌రూమ్‌లు సరిగా లేవు. దీంతో విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలో అన్నిచోట్లా ఇదే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి వసతిగృహాలపై దృష్టి సారించాలని విద్యార్థులు కోరుతున్నారు. దుప్పట్లు, కార్పెట్లు అందజేయాలని వేడుకుంటున్నారు.



ఆరోగ్యం

చైతన్యరథం

https://www.telugudesam.org/

శీతాకాలంలో అల్లం, డ్రైఫ్రూట్స్ వేసిన పాలు తాగితే శరీరంలో వెచ్చదనం ఏర్పడి, జలుబు రాకుండా కాపాడుతుంది. వేడినీటిలో తేనె, నిమ్మరసం కలిపి తాగినా జలుబు తగ్గే అవకాశం ఉంటుంది.



# ఇంటి శుభ్రత ఒంటికి మేలు

శీతాకాలంలో గాలిలో తేమ ఎక్కువగా ఉంటుంది. దీంతో అంటువ్యాధులు తొందరగా వ్యాపిస్తాయి. కాబట్టి ఇంటిని శుభ్రంగా ఉంచుకుంటే వ్యాధుల నుంచి రక్షించుకోవచ్చు. గుమ్మం దగ్గర ఉండే డోర్‌మ్యాట్‌తోనే పరిశుభ్రతను ప్రారంభించాలి. రెగ్యులర్‌గా మనం ఇంట్లోకి బయటికి తిరిగేటప్పుడు కాళ్లకు ఉండే మట్టి అంతటిని డోర్‌మ్యాట్‌కే కదా. కాబట్టి డోర్‌మ్యాట్‌ని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి. కిటికీలు తెరిస్తే వెలుతురు ధారాళంగా వస్తుంది. అయితే దాంతో పాటు దుమ్ము కూడా ఇంట్లోకి వచ్చేస్తుంది. అందుకే కిటికీల డోర్లను కొట్టేసేవుకోని మూసివేయాలి. ఇక కిటికీ అద్దాలకే దుమ్ము, సూక్ష్మజీవులు అంటిపెట్టుకుంటాయి. కిటికీలను ప్రతిరోజూ శుభ్రం చేయడం వల్ల సీజనల్ అలర్జీల నుంచి బయట పడవచ్చు. అలాగే గోడ మూలల్లోని బూజు, దుమ్ము రేణువుల్ని తీసేయాలి. ఇంట్లో చెత్తని తొలగించటంలో అజాగ్రత్త ఉండకూడదు. ముఖ్యంగా బాత్రూమ్, వంటగదుల్లో ఎక్కువగా సూక్ష్మజీవులు పెరగటానికి అనువుగా ఉంటుంది. అందుకే వీటిపై దృష్టిపెట్టి ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలి. గాలిలో తేమను తగ్గించడానికి తలుపులు తెరిచి తాజా గాలిని ఇంట్లోకి ఆహ్వానించాలి. ఇంటి ముందు చెట్లు ఉంటే పరిశుభ్రమైన గాలి వస్తుంది. తేమశాతం తగ్గుతుంది. ఇలాంటి చిన్నచిన్న జాగ్రత్తలతో ఇంటిని శుభ్రంగా ఉంచితే సీజనల్ వ్యాధుల నుంచి కొంతవరకు రక్షణ పొందవచ్చు.



ఆరోగ్య చిట్కాలు

1 జొన్నలు, సజ్జలు, మొక్కజొన్నలతో తయారైన రొట్టెలు తినాలి. సి విటమిన్ పుష్కలంగా లభించే ఉసిరికాయ తింటే శరీరంలో రోగనిరోధక శక్తి బాగా పెరుగుతుంది.



2 శీతాకాలంలో ఆకుకూరలు, గాజర్, ముల్లంగి, బీట్రూట్ ఆహారంలో తీసుకోవాలి. పిండితో పదార్థాలు, డ్రైఫ్రూట్స్ తీసుకోవాలి. వీటితో శరీరానికి శక్తి అందుతుంది.



3 జలుబు నుండి రక్షణ పొందడానికి మార్కెట్లో ఎన్నో రకాల బామ్‌లు, సిరప్‌లు లభిస్తున్నాయి. నిద్రపోయే ముందు వేడినీటి గొంతు, ఛాతీపై రాసుకుంటే ఎంతో ఉపశమనం లభిస్తుంది.

హెల్త్ టిప్స్

## మోకాళ్ల నొప్పులకు ఇలాంటి జాగ్రత్తలు తప్పనిసరి

వయస్సుపెరిగేకొద్దీ, పెద్ద లెక్కువున్నప్పుడో ఎప్పుడైనా కీళ్లల్లో కాస్త నొప్పి అనిపిస్తే అది మామూలే అనుకుంటాం. అయితే తరుచూ నొప్పి అనిపిస్తే జాగ్రత్తలు తీసుకోవాలి. మోకాళ్ల నొప్పులు ఉన్నవారు ఆరు వారాలు తేలికపాటి వ్యాయామాలు చేసిన తర్వాతే రన్నింగ్, జాగింగ్ చేయాలి. మోకాళ్లలో నొప్పులు ఉన్నవారు నిరంతరం రన్నింగ్, జాగింగ్ చేస్తే మోకాలు కీళ్లు మరింత దెబ్బతినే ప్రమాదం ఉంది. వాకింగ్, రన్నింగ్ చేసే సమయంలో మోకాలు నొప్పి అనిపిస్తే కొద్దిరోజుల పాటు విశ్రాంతి తీసుకోవాలి. ఐస్‌గడ్డను గుడ్డలో చుట్టి నొప్పి ఉన్న భాగాల్లో ఉంచి అద్దుకోవాలి. నొప్పి తగ్గగానే మళ్లీ వ్యాయామం చేయాలి. కొద్దిరోజుల తర్వాత నొప్పి మళ్లీ వస్తే ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ఫిజియో థెరపిస్టు, ఆర్థోపెడిక్ డాక్టర్‌ని సంప్రదించాలి. మోకాళ్లకీళ్లలో ఏదైనా సమస్య ఉంటే చికిత్స తప్పనిసరిగా తీసుకోవాలి.

## వంటింటి చిట్కాలతో జలుబును వదిలిద్దాం

చలికాలం ప్రారంభమైంది. జలుబు, జ్వరాలు కూడా ఒకరిలో కొందిస్తున్నాయి. జలుబు ఒకరి నుండి ఇంకొకరికి తొందరగా వ్యాపిస్తుంది. సాధారణంగా జలుబు ఒక వారంలోనే తగ్గిపోతుంది. జలుబు వల్ల ఊపిరి సరిగ్గా ఆడకపోవడం, చికాకుగా ఉండటం జరుగుతుంది. జలుబు వస్తే తలనొప్పి, గొంతునొప్పి, ఒళ్లునొప్పి, కొద్దిపాటి జ్వరం కూడా వస్తుంటాయి. అయితే కొన్ని హెర్బల్ టీస్, పానీయాలు జలుబును కట్టడి చేయొచ్చు. యాభై గ్రాముల బెల్లానికి ఒకటిన్నర స్పూను వాము కలిపి మెత్తగావచ్చే రెండు గ్లాసుల నీటిలోవేసి బాగా మరిగించాలి. ఈ మిశ్రమం ఒకగ్లాసు అయ్యాక స్టవ్ మీదనుంచి దించి, చల్లారిన తర్వాత వడకట్టి, రెండు పూటలు తాగితే జలుబు తగ్గుతుంది. నల్లజీలకర్రను ఒకక్లాత్‌లో మూటకట్టి అప్పుడప్పుడు కొద్దిగా నలుపుతూ వాసన పీల్చితే ముక్కుదిబ్బడ త్వరగా తగ్గుతుంది. దాల్చినచెక్క పొడుపు, జాపత్రి, లవంగాలను సమానంగా తీసుకుని బాగానూరి అందులో తేనె కలిపి పూటకు స్పూను చొప్పున తినాలి. సొంటి కషాయాన్ని రాత్రి పడుకునేముందు పావుకప్పు చొప్పున తాగాలి. చాంద్రికే పువ్వును గుడ్డలో చుట్టి, మూటకట్టి అప్పుడప్పుడు వాసన పీల్చండి. మిరియాలు, అల్లం, తులసి ఆకులను బాగానూరి నీటితో కషాయాన్ని కాచి పూటకు పావు కప్పు చొప్పున ప్రతిరోజూ తీసుకుంటే జలుబును తగ్గించుకోవచ్చు. ఇవికాక మరెన్నో వంటింటి చిట్కాలతో జలుబును వదిలించుకోవచ్చు.



చైతన్యరథం

https://www.telugudesam.org/

కొన్ని పార్టీలు ఉచితాలతో ఆర్థిక వ్యవస్థను నాశనం చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. తప్పుడు హామీలతో అధికారాన్ని క్లైమం చేసుకుంటున్నాయి.

- నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి





# న్యాయమూర్తుల నియామకంపై వినూత్న ఆలోచనతో రావాలి

న్యాయమూర్తుల నియామకంపై ప్రభుత్వం, సుప్రీంకోర్టు కొలీజియం మధ్య ప్రతిష్టంభన నేపథ్యంలో పార్లమెంటరీ ప్యానెల్, ఉన్నత న్యాయస్థానాల్లో ఖాళీల 'శాశ్వత సమస్య'ని పరిష్కరించడానికి 'అవుట్ ఆఫ్ బాక్స్ థింకింగ్'తో (సంప్రదాయ పద్ధతిలో కాకుండా వినూత్నమైన ఆలోచనతో) ముందుకు రావాలని న్యాయ వ్యవస్థను పార్లమెంటరీ ప్రతినిధి బృందం కోరింది. లా అండ్ పర్సనల్ డిపార్ట్‌మెంట్‌పై సంబంధిత స్టాండింగ్ కమిటీ పార్లమెంటుకు సమర్పించిన నివేదికలో కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖలోని న్యాయశాఖ వ్యాఖ్యలతో ఏకీభవించడం లేదని పేర్కొంది. ఉన్నత న్యాయస్థానంలో న్యాయ మూర్తుల ఖాళీల భర్తీకి సమయం ఆసన్నమైందని, జడ్జీల నియామ కానికి సంబంధించి రెండవ న్యాయ మూర్తుల కేసు, మెమోరాండం ఆఫ్ ప్రొసీజర్ (ఎంఓపీ)లో కూడా కాలక్రమం రూపొందించారని పేర్కొంది. ప్రభుత్వం అందించిన డేటా ప్రకారం, 2021 డిసెంబర్ 31 నాటికి తెలంగాణ, పాట్నా, ఢిల్లీలోని మూడు హైకోర్టుల్లో 50 శాతానికి పైగా ఖాళీలున్నాయని, 10 హైకోర్టుల్లో 40 శాతానికి పైగా ఖాళీలున్నాయని పేర్కొంది. ఇప్పటికీ జడ్జీల జాబితా నిష్పత్తిలో సరిపడేంత లేరు. అటువంటి స్థాయి ఖాళీలు తీవ్ర ఆందోళన కలిగించే విషయమని బీజేపీ సీనియర్ నాయకుడు సుశీల్ కుమార్ మోదీ నేతృత్వంలోని ప్యానెల్ పేర్కొంది. హైకోర్టుల్లో ఖాళీల శాశ్వత సమస్యను ఎదుర్కోవటానికి కొంత ఆలోచనతో ముందుకు రావాలని కమిటీ పేర్కొంది.

## పవార్‌కు మోదీ జన్మదిన శుభాకాంక్షలు

మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శరద్ పవార్ 82వ పుట్టినరోజు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. దేశంలోని అత్యంత అనుభవజ్ఞులైన నాయకుల్లో పవార్ ఒకరు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా, కేంద్రంలో మంత్రిగా పనిచేశారు. 'శరద్ పవార్‌జీకి జన్మదిన శుభాకాంక్షలు' ట్వీట్ చేశారు.




## హైవేపై డాన్స్ చేసిన వ్యక్తి అరెస్టు

డాన్స్ చేస్తూ పబ్లిక్ రోడ్డును బ్లాక్ చేసినందుకు గజియాబాద్ పోలీసులు ఒక వ్యక్తిని అరెస్టు చేశారు. హైవేపై కారును పార్క్ చేసి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన తర్వాత ఒక వ్యక్తి మరో ఇద్దరు మహిళలు డాన్స్ చేస్తూ కనిపించారు. వైరల్ వీడియోను గుర్తించి అతనిని అరెస్టు చేసినట్లు తెలిపారు.



## భూగర్భ మెట్రో రైల్ ట్రయల్ రన్

ముంబై మెట్రో ఆక్వా లైన్ తొలి మొదటి భూగర్భ మెట్రో ప్రాజెక్ట్ ట్రయల్ రన్‌ను ప్రారంభించింది. ఈ ప్రాజెక్ట్ వల్ల వాహన ట్రిప్పులు రోజుకు 6.65 లక్షల మేర తగ్గుతాయి. రోజుకు 3.54 లక్షల లీటర్ల ఇంధన వినియోగం తగ్గుతుంది. అధికారుల అంచనాల ప్రకారం, కారిడార్ సంవత్సరానికి 2.61 లక్షల టన్నుల కార్బన్ డై ఆక్సైడ్ ఉద్గారాలు తగ్గిస్తుంది.

## గుజరాత్ ముఖ్యమంత్రిగా భూపేంద్ర పటేల్ ప్రమాణ స్వీకారం



గుజరాత్ 18వ ముఖ్యమంత్రిగా సోమవారం భూపేంద్ర పటేల్ ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ ఆచార్య దేవవ్రత్ ప్రమాణం చేయించారు. కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. భూపేంద్ర పటేల్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం వరుసగా ఇది రెండోసారి. రాష్ట్ర రాజధాని నగరంలోని నూతన సచివాలయం సముదాయంలో ఉన్న హెలిప్యాడ్ మైదానంలో కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఔషధ మొక్కల మనుగడకు ప్రమాదం

ఔషధ మొక్కల మనుగడ ముప్పు కారణంగా భూమి ప్రతి రెండేళ్లకు ఒక సంబ్యాన్ని మందును కోల్పోతోంది. వాటి రేటు సహజ ప్రక్రియ కంటే వంద రెట్లు వేగంగా ఉందని ప్రపంచ ఆయుర్వేద కాంగ్రెస్‌కు హాజరైన నిపుణులు తెలిపారు. ఆమోదానికి ప్రచారాలకు అతీతంగా ఔషధ మొక్కల సంరక్షణ అవసరాన్ని కూడా వారు నొక్కి చెప్పారు. భారతదేశంలోని 900 ప్రధాన ఔషధ మొక్కల్లో పది శాతం మొక్కలు నాశనమయ్యే స్థితిలో ఉన్నాయని వారు ఆందోళన వ్యక్తంచేశారు.



రష్యా విక్రయించే చమురు ధరలపై జీ-7 దేశాల ఆంక్షలను భారత్ వ్యతిరేకించడం సంతోషం. లోక ధరలో చమురు కొనుగోళ్లకు కొనసాగించేలా భారత్‌కు సహకారమందిస్తాం.

-అలెగ్జాండర్ నోవాక్, రష్యా ఉప ప్రధాని



LISTEN

యూఎస్ఎస్‌సీ సంస్కరణలకు దూరంగా ఉండి వైవిధ్యాన్ని ప్రతిబింబించడం లేదని ఐరాస భద్రతా మండలి సమావేశానికి అధ్యక్షత వహిస్తున్న భారత్ కాన్సెప్ట్ నోట్‌లో పేర్కొంది

# వాస్తవ వైవిధ్యానికి ఐరాస భద్రతా మండలి దూరం

ఉగ్రవాదం, రాడికలిజం పెచ్చుమీరుతున్న వేళ ప్రపంచంలో శాంతి స్థాపనకు బలమైన వేదిక, బహుముఖ ప్రతిస్పందన అవసరమని భారత్ స్పష్టం చేసింది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్ఎస్సీ) నిజమైన వైవిధ్యాన్ని ప్రతిబింబించడం లేదని పేర్కొంది. సంస్కరణలకు దూరంగా ఉంటోందని చెప్పింది. 15 దేశాలు పాల్గొనే ఐక్యరాజ్యసమితి భద్రతా మండలికి భారత్ అధ్యక్షత వహిస్తోంది. డిసెంబర్ 14, 15 తేదీల్లో విదేశాంగ మంత్రి జైశంకర్ అధ్యక్షతన బహుపాక్షికవాదం సంస్కరణలు, తీవ్రవాద వ్యతిరేకతపై సంతకం ఈవెంట్లను భారత్ నిర్వహిస్తోంది. అంతర్జాతీయ శాంతి భద్రతల నిర్వహణ అంశం కింద సంస్కరించిన బహుపాక్షికత కోసం భద్రతా మండలి మంత్రిస్థాయి బహిరంగ చర్చను మొదటి సంతకం కార్యక్రమంగా చేపట్టనుంది. దీనిపై కాన్సెప్ట్ నోట్‌ను సమావేశానికి ముందే భారత్ విడుదల చేసింది. ఐక్యరాజ్య సమితిలో భారతదేశ శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్ దానిని భద్రతా మండలి పత్రంగా పంపిణీ చేయాలని కోరారు. ప్రపంచ శాంతి భద్రతా మండలి లక్ష్యమని నోట్‌లో పేర్కొన్నారు. దీనిపై ఐక్యరాజ్యసమితి విస్తృత సభ్యత్వం అసలైన వైవిధ్యాన్ని ప్రతిబింబించలేదని కాన్సెప్ట్ నోట్ స్పష్టం చేసింది. సంస్కరణల ఫ్రేమ్‌వర్క్‌పై సభ్య దేశాల సమూహాల నుంచి అనేక ప్రతిపాదనలున్నప్పటికీ సాధారణ చర్చల పాఠం లేకపోవడం పురోగతికి ఆటంకం కలిగిస్తోందని నోట్ ఆందోళన వ్యక్తం చేసింది. సవాళ్లను ఎదుర్కోవాలంటే ఐక్యరాజ్యసమితిలో ముందస్తు సంస్కరణలు అవసరమని కాన్సెప్ట్ నోట్ నొక్కి చెప్పింది.

## రష్యా సైనిక ప్రధాన కార్యాలయంపై ఉక్రెయిన్ దాడి

రష్యాలోని ప్రైవేట్ వాగ్నర్ మిలిటరీ గ్రూప్ హెడ్‌క్వార్టర్స్‌పై ఉక్రెయిన్ దళాలు దాడిచేసి అనేక మందిని చంపేశాయని తూర్పు ఉక్రెయిన్ లోని లుహాన్స్క్ బహిష్కృత గవర్నర్ సెర్హి హైదై చెప్పారు. టెలిగ్రామ్ మెసెంజర్ ఛానెల్‌లో పోస్టు చేసిన ఫొటోల్లో దాడులకు ధ్వంసమైన భవనం కనిపిస్తోంది.



ఆంక్షలు

## బ్రిటన్ వాణిజ్య మంత్రి బాడనోచ్ భారత్‌కు రాక

స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) ఆరో దఫా చర్చలను కొనసాగేందుకు వీలుగా బ్రిటన్ వాణిజ్య శాఖ మంత్రి కెమీ బాడెనోచ్ సోమవారం ఢిల్లీ చేరుకున్నారు. భారత వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్‌తో ఆమె ద్వైపాక్షిక చర్చలు నిర్వహిస్తారు. రిషి సునాక్ బ్రిటన్ ప్రధాని మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రెండు దేశాల మధ్య చర్చలు జరగడం ఇదే మొదటిసారి. జూలై నుంచి రౌండ్‌టేబుల్ చర్చలు జరుగుతాయి.

ఘోరం..

### 11వేల మంది మృతి

ఎనిమిదేళ్ల నుంచి కొనసాగుతున్న యెమెన్ అంతర్యుద్ధంలో 11వేల మందికి పైగా పిల్లలు చనిపోయారు, వేల మంది వైకల్యానికి గురయ్యారని ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. ప్రపంచంలోనే అత్యంత ఘోరమైన మానవతా సంక్షోభ ప్రాణనష్టంగా అభివర్ణించింది. వేలాది మంది పిల్లలు తమ ప్రాణాలను కోల్పోయారు, ఇంకా పెంచారు, వేల మంది నివారించగలిగే వ్యాధి లేదా ఆకలితో మరణించే ప్రమాదంలో ఉన్నారని యూనిసెఫ్ ఆవేదన వ్యక్తం చేసింది.

### రోమ్‌లో గన్ కాల్పులు

రోమ్‌లోని అపార్ట్‌మెంట్ భవనంలో నిర్వహిస్తున్న నివాసితుల సమావేశంపై ఒక వ్యక్తి కాల్పులు జరిపారు. షూటింగ్ రేంజ్ నుంచి దొంగిలించిన గ్లాక్ పిస్టల్‌తో కాల్పులు జరపడంతో ముగ్గురు మహిళలు మరణించారని, నలుగురు గాయపడ్డారని అధికారులు తెలిపారు. ఇటలీ ప్రధాని మంత్రి జార్జియా మెలోని స్నేహితురాలు కూడా బాధితుల్లో ఉన్నారు. హంతకుడిని అరెస్టు చేశారు. కాల్పులకు కారణాలు ఇంకా తెలియరాలేదు.



నోబెల్ శాంతి పురస్కారాన్ని ఉపసంహరించాలని తమపై రష్యా ఒత్తిడి తెస్తుందని రష్యన్ జాతీయుడు, 2022 నోబెల్ శాంతి బహుమతి సహవిజేత యాన్ రాచిన్స్కీ తెలిపారు. సహ విజేతలతో పంచుకోవడం అనుచితం కాబట్టి బహుమతిని తిరస్కరించాలని రష్యన్ అధికారులు తమను కోరారు, కానీ తాను పట్టించుకోలేదని తెలిపారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



రామ్‌చరణ్, ఉపాసన దంపతులు త్వరలోనే తల్లిదండ్రులు కాబోతున్నారు. ఆ హనుమంతుడు దయతో వారి మొదటి బిడ్డను ఈ ప్రపంచంలోకి తీసుకొస్తున్నారు.

- చిరంజీవి, సినీనటుడు



2

పుష్ప 2 సినిమాలో రామ్‌చరణ్ అతిథి పాత్రలో బన్నీతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నారని నెట్టింట పోస్టులు దర్శనమిస్తున్నాయి.



## కచ్చితంగా అందరికీ చెప్పే పెళ్లి చేసుకుంటా

అంజలి.. పేరుకు తెలుగు నటికే అయినా తమిళనాట మంచి క్రేజ్ తెచ్చుకుంది. ఓవైపు క్యారెక్టర్ ఆర్టిస్టుగా, మరో వైపు హీరోయిన్‌గా వరుస ప్రాజెక్ట్‌లు చేస్తూ దక్షిణాదిన మంచి గుర్తింపు తెచ్చుకుంది. అయితే గత కొన్నిరోజులుగా అంజలికి ఇది వరకే పెళ్లి అయిపోయిందని, అంజలి భర్త అమెరికాలో ఉంటున్నాడని పలు వార్తలు వస్తున్నాయి. తాజాగా అంజలి ఈ వార్తలపై స్పందిస్తూ.. వాటిలో నిజం లేదని, ప్రస్తుతానికి తనకు పెళ్లి చేసుకునే ఆలోచన లేదని వెల్లడించింది. అయితే పెళ్లి మాత్రం కచ్చితంగా చేసుకుంటానని, సమయం వచ్చినప్పుడు అందరికీ తప్పకుండా చెబుతానని పేర్కొంది. దీంతో అంజలి పెళ్లి వార్తలకు ఫుల్ స్టాప్ పడింది.



## 'ఆర్‌ఆర్‌ఆర్'కు, కీరవాణికి బెస్ట్ ఒరిజినల్ స్కోర్ అవార్డ్

'ఆర్‌ఆర్‌ఆర్' మూవీ అంతర్జాతీయ వేదికపై వరుస అవార్డులతో దూసుకుపోతోంది. ఇప్పటికే పలు అంతర్జాతీయ అవార్డులను సొంతం చేసుకున్న ఈ సినిమాకు మరో గౌరవం దక్కింది. తాజాగా 'ఆర్‌ఆర్‌ఆర్' ఖాతాలో మరో అవార్డ్ చేరింది. ఈ సినిమాకు అద్భుతమైన మ్యూజిక్ అందించిన కీరవాణి తాజాగా 'బోస్టన్ సొసైటీ ఆఫ్ ఫిల్మ్ క్రిటిక్స్' నుంచి బెస్ట్ ఒరిజినల్ స్కోర్ అవార్డ్ గెలుచుకున్నారు. ఈ విషయాన్ని బోస్టన్ సొసైటీ ఆఫ్ ఫిల్మ్ క్రిటిక్స్ ట్విట్టర్ వేదికగా ప్రకటించింది. కాగా ఈ కేటగిరీలో ఉమెన్ టాకింగ్ మూవీకి మ్యూజిక్ అందించిన హిల్డర్ రన్నరప్‌గా నిలిచారు.



భారత్, బంగ్లాదేశ్ మధ్య తొలి టెస్ట్ మ్యాచ్ ఈ నెల 14న జరగనుంది.



## రిషభ్ పంత్‌కు షాకిచ్చిన బీసీసీఐ. వైస్ కెప్టెన్సీపై వేటు

పేలవ ఫామ్‌తో సతమతమవుతున్న టీమిండియా వికెట్ కీపర్ కమ్ బ్యాట్స్‌మన్ రిషభ్ పంత్‌కు బీసీసీఐ షాకిచ్చింది. బంగ్లాదేశ్‌తో వన్డే సిరీస్‌కు ముందు గాయం సాకుతో జట్టు నుంచి తప్పించిన బీసీసీఐ ఇప్పుడు అతని వైస్ కెప్టెన్సీపై వేటు వేసింది. మామూలుగా రోహిత్‌శర్మ అందుబాటులో లేనప్పుడు వైస్ కెప్టెన్ కేఎల్ రాహుల్ కెప్టెన్సీ చేస్తే రిషభ్ పంత్ వైస్ కెప్టెన్సీ చేసేవాడు. ఇంగ్లండ్‌తో ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో జస్ప్రీత్ బుమ్రాకు సారథ్య బాధ్యతలు అప్పజెప్పినప్పుడు కూడా పంత్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించాడు.

**రేపటి మ్యాచ్‌లు**

ఇండియా ఉమెన్ x ఆస్ట్రేలియా ఉమెన్
(రా.7.00 నుంచి)

# నీ ఆట చూడటం దేవుడిచ్చిన వరం రొనాల్డోపై కోహ్లీ భావోద్వేగ పోస్టు




కెరీర్‌లో కనీసం ఒక్క ప్రపంచకప్ అయినా సాధించాలన్న రొనాల్డో కల చెదిరింది. 37 ఏళ్ల రొనాల్డో మరో ప్రపంచకప్ ఆడే అవకాశాలు దాదాపు లేనట్టే. ఈ నేపథ్యంలో అతడి ఆటతీరును మెచ్చుకుంటూ ప్రపంచవ్యాప్తంగా అభిమానులు అతడికి మద్దతుగా నిలుస్తున్నారు. కోహ్లీ కూడా రొనాల్డోను ప్రశంసిస్తూ మనసును హత్తుకునే సందేశాన్ని పోస్టు చేశారు. 'ఈ ఆటలో మీరు సాధించిన ఘనతను, అభిమానులకు అందించిన స్ఫూర్తిని ఏ ట్రోఫీగానీ లేదా టైటిల్‌గానీ దూరం చేయలేదు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులపై మీరు చూపిన ప్రభావాన్ని.. మీ ఆటను చూస్తున్నప్పుడు నాకు కలిగే అనుభూతిని ఏ టైటిల్‌గా వర్ణించలేరు. అది దేవుడిచ్చిన బహుమతి. ఆటలో ప్రతిక్షణం మనసుపెట్టి ఆడటం, కఠోర శ్రమ, అంకిత భావానికి నిలువెత్తు నిదర్శనం.. ప్రతి క్రీడాకారుడికి నిజమైన ఆదర్శం.. ఇవన్నీ ఆ దేవుడు మీకందించిన ఆశీర్వాదాలు. అందుకే మీరు నాకు గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్' అని రొనాల్డో గొప్పతనాన్ని కోహ్లీ కొనియాడాడు. ఈ ప్రపంచకప్ నుంచి పోర్చుగల్ నిష్క్రమించిన తర్వాత 'నా కల ఇక ముగిసింది' అని బాధతప్త హృదయంతో రొనాల్డో అన్నాడు. ఈ మ్యాచ్‌లో ఓటమి ఖాయం కాగానే.. ఒక్కసారిగా భావోద్వేగానికి లోనైన రొనాల్డో మైదానంలో చిన్నపిల్లాడిలా వెక్కివెక్కి ఏడ్చాడు. అతడు కన్నీళ్లను తుడుచుకొంటూ డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్తున్న చిత్రాలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి.

చైతన్యరథం

పోలీసు ఉద్యోగాల భర్తీకి గరిష్ఠ వయోపరిమితి ఐదేళ్లు సడలించాలి. నాలుగేళ్లుగా నోటిఫికేషన్ లేక చాలా మంది అనర్హులయ్యారు. అర్హత కోల్పోయిన వారికి పరీక్షలు రాసేలా గరిష్ఠ వయోపరిమితి పెంచాలి.
- నారా లోకేశ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి



40 వసంతాల తెలుగుదేశం

# రైతుల బాధలు వర్ణనాతీతం : నిమ్మల

జగన్ పాలనలో ఒక్కొక్క రైతు ఎకరాకు రూ.30వేలు నష్టపోతున్నారని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం పాలకొల్లు మండలంలోని లంకలకోడేరు గ్రామంలో టీడీపీ రాష్ట్ర రైతు కమిటీ అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకుడు జ్యోతుల నెహ్రూతో కలిసి ఆయన పర్యటించారు. మాండూస్ తుపాను రాష్ట్రంలోని రైతు పాలిట శాపంగా మారితే, మరోవక్క జగన్ ప్రభుత్వం మరో శనిలా దాపురించిందన్నారు. రైతులందరినీ సమస్యలు తెలుసుకున్నారు. తుపాన్ ప్రభావంతో రోడ్లో ఉన్న ధాన్యం పరిశీలించారు. జగన్ పాలనలో రైతులు విసిగిపోయారన్నారు. రాష్ట్రంలో రైతుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంగర రామమోహన్, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.





## అరకొర సాయంతో సరిపుచ్చుతున్న ప్రభుత్వం : కాల్వ

అధిక వర్షాలతో మూడేళ్లుగా రైతులు పంటలు నష్టపోతూనే ఉన్నా ప్రభుత్వం అరకొర సాయంతోనే సరిపెడుతోందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాలకు బొమ్మనహాళ్ మండలం ఉద్దేహాళ్ సమీపంలో నేల కూలిన చెరకు తోటలను సోమవారం రైతులతో కలిసి పరిశీలించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు.గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల జిల్లా వ్యాప్తంగా వేలాది ఎకరాల్లో రైతులు పంటలు నష్ట పోయారన్నారు. ముఖ్యంగా వరి, మిరప, పత్తి చెరకు,పప్పుశనగ తదితర పంటలు దెబ్బతిన్నాయని అన్నారు. ఈ సారి చెరకు పంట కూడా వర్షానికి పూర్తిగా నేలమట్టమైందన్నారు. రెండేళ్లలో పదరు రైతు రూ.17లక్షలదాకా పెట్టుబడుల రూపంలో నష్టపోయాడన్నారు. గత ఏడాది పంటనష్ట పరిహారం ఇంతవరకు రాలేదన్నారు. అధికారులు మొక్కుబడిగా పరిశీలించి వదిలేస్తున్నారు. పంట నమోదులో లోపాలు, నష్టం వివరాలను సక్రమంగా చేయకపోవడం వల్ల రైతులకు న్యాయం జరగడం లేదన్నారు. ఈసారైనా పంట నష్టం అంచనాలపై ప్రత్యేక దృష్టి పెట్టి బాధిత రైతులను ఉదారంగా ఆదుకోవాలని కాల్వ కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బలరామి రెడ్డి, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు కేశవ రెడ్డి, రాష్ట్ర వాల్మీకి సాధికారిత కార్యదర్శి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

### సంక్షిప్తం

**పోస్టుల భర్తీలు**

ఉపాధ్యాయుల భర్తీలు పోస్టులు... ఉద్యోగాల భర్తీకి చేయకపోవడంతో పంట పరిహారం చేయాలి. ట్రిపుల్ ఐటీ కమిటీ సర్వే పేర్లు చేయలేదని భర్తీలను ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**విజ్ఞప్తి**

అమరావతిని ఏపీ రాజధానిగా ప్రకటించాలని లోక్ సభలో కేంద్రానికి టీడీపీ ఎంపీ గల్లా జయదేవ్ విజ్ఞప్తి చేశారు. పోలవరం ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడి అని ప్రాజెక్టు నిర్మాణం కోసం సవరించిన అంచనాలను ఆమోదించి అందుకు అనుగుణంగా నిధులను కేటాయించాలని కోరారు.

**ఉత్తర్వులు**

శ్రీశైలం ఆలయానికి అనుబంధంగా ఉన్న 125 దుకాణాలు ఖాళీ చేయాలని అధికారులు ఆదేశించారు. హైకోర్టు ఉత్తర్వులతో దుకాణాలకు లక్కీ డిప్ నిర్వహించిన అనంతరం ఈ మేరకు సూచించారు. మిగిలిన 39 దుకాణాలకు ఈ నెల 22న బహిరంగ వేలం నిర్వహించనున్నారు.

### మెట్రో లేదు

విజయవాడ మెట్రోకు రాష్ట్రం నుంచి ప్రతిపాదనలు రాలేదని కేంద్రం స్పష్టం చేసింది. టీడీపీ ఎంపీ కనకమేడల ప్రశ్నకు లోక్‌సభలో కేంద్రమంత్రి కౌశల్ కిషోర్ జవాబిచ్చారు. కొత్త మెట్రో విధానం మేరకు ప్రతిపాదనలు కోరినా ఇంకా పంపలేదని పేర్కొన్నారు. నిధుల సేకరణ, మొబిలిటీ ప్రణాళికను రాష్ట్రమే తయారుచేయాలని వివరించింది.



LISTEN

త్రిపురాంతకంలో వర్షానికి తడిసిన మిర్చి పంటను పరిశీలిస్తున్న యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జ్ ఎరిక్షన్ బాబు, టీడీపీ నాయకులు

**తిరుపతి**

## లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన సుగుణమ్మ



తిరుపతిలోని లోతట్టు ప్రాంతం 12వ డివిజన్ కేడీ నగర్‌లో నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ సోమవారం పర్యటించారు. ఇళ్లలోకి నీరు చేరడంతో ఇబ్బందులు పడుతున్న వారిని పరామర్శించారు. భోజనం పాకెట్స్, వాటర్ బాటిల్స్ అందజేశారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి కార్పొరేటర్ మునికృష్ణ, 12వ డివిజన్ క్లస్టర్ ఇంచార్జి కృష్ణ యాదవ్, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

**[illegible]**

## వర్షాలకు దెబ్బతిన్న మిర్చి పంట పరిశీలన

మార్కాపురం మండలంలోని బోడపాడు గ్రామంలో అకాల వర్షాలకు దెబ్బతిన్న మిరప పంటను మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పరిశీలించారు.ఆరుగాలం రైతులు కష్టపడి పండించిన మిరప అకాల వర్షాలకు దెబ్బతినడం దురదృష్టకరమని తక్షణమే రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.